Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# రాయలసీమ సాహిత్య విమర్శ – బహుజన జీవితం

డా. అంకె శ్రీనివాసులు, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ కళాశాల (స్వ.), అనంతపురం.

దళిత సాహిత్యానికి సమాంతరంగా నడుస్తున్నది బహుజన సాహిత్యం. పదిరికుప్పం (1983), కారంచేడు (1985), చుండూరు (1992) సంఘటనలు దళిత సాహిత్య అస్తిత్వ ఉద్యమానికి ఊపిరులూదాయి. ఈ సంఘటనలకు ప్రతిఫలంగా దళిత, వెనుకబడిన కులాల సాహిత్య అస్తిత్వ ఉద్యమం కూడా నడిచింది. 'చిక్కనవుతున్న పాట' (1995) జి. లక్ష్మినరసయ్య, త్రిపురనేని శ్రీనివాస్ సంపాదకత్వంలో కవితా సంపుటి రావడం, దళిత కవిత్వ గొంతుకల నుండి ఆవిర్భవించింది. 1996లో త్రిపురనేని శ్రీనివాస్ అకాల మరణంతో జి. లక్ష్మినరసయ్యగారి సంపాదకత్వంలో 1996లో 'పదునెక్కిన పాట' అనే దళిత కవిత్వ సంపుటి కూడ వచ్చింది.

ఈ సంపుటాలకు సమాంతరంగానే వెనుకబడిన కులాల అస్తిత్వ కథా సంపుటాలు కూడ వచ్చాయి. పల్లె మంగలి కథలు, మొగి వంటి 1996, 1997 సంపుటాలు రావడం. బహుజన సాహిత్య అభివ్యక్తి కూడ 1990వ దశకంలో ప్రారంభమయ్యిందనడానికి పెద్ద ఉదాహరణలు. ముఖ్యంగా పల్లె మంగలి కథల రాయలసీమ నేపథ్యం నుండీ రావడం గమనార్హం.

2001లో జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో 'వెంటాడే కలాలు – వెనుకబడ్డ కులాలు' కవిత్వ సంపుటి బహుజన సాహిత్యంలో ఒక మైలురాయి. ఈ సంపుటంలో అనేక కవితలు 1990వ దశకంలో వచ్చినవే కావడం గమనించాల్సిన విషయం.

కులంగానీ, వృత్తులు గానీ చెప్పకుండా రాసిన కథల్లో బహుజన కథల్ని గుర్తించడం చాలా కష్టం. కాని, కవిత్వోద్యమం కుల, వృత్తి, సూచితంగానే వచ్చింది. దళిత కథల్లో ఈ సమస్య ఉండదు. వృత్తిని, దళిత కులాల్ని ప్రత్యేకంగా చెప్పకపోయినా అది దళిత కవిత్వం, దళిత కథ అని గుర్తించడానికి అవకాశం ఉంది.

బండినారాయణ స్వామిగారు అన్నట్లు 'అగ్రకుల శూద్రులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందినవారే కావచ్చు. కాని, అగ్రకుల శూద్ర సంస్కృతికి, బహుజన శూద్ర సంస్కృతికీ మధ్య పెద్ద అగాధమేమీ లేదు. కాబట్టి, కులమూ, కులవృత్తి స్పష్టంగా సూచ్యంకాని బహుజన కథలు అగ్రవర్ణ పేదల కథలుగా భ్రమపడే అవకాశం ఉంది. ఇటువంటి కథలు రెండు దశాబ్దాలలో లెక్కకు మిక్కిలి వచ్చాయి' అని అగ్రవర్ణ, బహుజన కథలకున్న వైరుధ్యాన్ని గమనించారు.

1975-85 మధ్య కాలాన్ని స్త్రీ దశాబ్దిగా UNO ప్రకటించింది. 1975 నుండి స్త్రీవాద సాహిత్యం బలంగా వచ్చింది. 80వ దశకం చివరి నుండి దళిత సాహిత్యం రావడం మనం గమనించవచ్చు. ఇనాక్ గారి 'ఊరబావి' వంటి కథలు, జాషువా 'గబ్బిలం' వంటి రచనలు దీనికి కొంత మినహాయింపు. స్త్రీవాద సంకలనం 'నీలిమేఘాలు'

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

(1991) స్ఫూర్తితో దళిత కవిత్వ సంపుటాలు, కుల వృత్తి సాహిత్య సంపుటాలు విస్తృతంగా వచ్చాయి. మేడికుర్తి ఓబిలేసు, సంగిశెట్టి శ్రీనివాస్, వెల్దండ శ్రీధర్ సంపాదకులుగా 64 చేనేత కథలతో 'పడుగు పేకలు' (2015) రావడం వరకు మనం గుర్తుంచుకోవాలి. దీనికన్నా ముందుగా రాచపూటి రమేష్ 'నెమలికన్ను చీర' వంటి సంపుటాల్ని కూడ గమనిస్తే రాయలసీమ కథలు, కవితలు ఈ సంపుటాలలో ఉన్నాయి. పల్లెమంగలి కథల నేపథ్యం రాయలసీమనే కావడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

ఈ నేపథ్యంలో ముందుగానే రాయలసీమ కవులు, కథకులు రాయలసీమ ప్రత్యేక అస్తిత్వాన్ని స్పష్టంగా గుర్తించారు. రాయలసీమ అస్తిత్వాన్ని 1928లోనే ఆనాటి చరిత్రకారులు అంచనావేశారు. 1956లో పెన్నేటిపాట రావడాన్ని ఒక కీలక పరిణామంగా చెప్పుకోవాలి. 1970వ దశకంలోనే రాయలసీమలో వ్యవసాయం 'జూదం' వంటిదని రాయలసీమ రచయితలు స్పష్టంగా చెప్పారు. 1985లో ఎం.వి. రమణారెడ్డి 'రాయలసీమ కన్నీటిగాథ' పుస్తకం రాయలసీమ అస్తిత్వాన్ని ప్రత్యేకంగా నిలబెట్టింది.

Existence అనే ఆంగ్ల పదానికి ఉనికి, మనుగడ, ఉండుట వంటివి సమానార్థకాలుగా కనిపిస్తాయి. Social Existence అన్నది ఆధునిక భారతీయ ఉద్యమ జీవితంలో ప్రధానమైన భాగం, ద్రావిడ ఉద్యమాలు, జస్టిస్ పార్టీ నేపథ్యం, భాషా ఉద్యమాలు, కుల ఉద్యమాలు, స్వాతంత్ర్యోద్యమంలో సంతాలీల వంటి ఉద్యమాల వెనుక ఈ Social Existence ఉన్నది.

దళిత, బహుజన అస్తిత్వ వాదుల ఘర్షణ అగ్రకుల వ్యవస్థతో, రాయలసీమ, తెలంగాణ, ఉత్తరాంధ్ర ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు ఆధిపత్య ప్రాంతంతో ఘర్షణ పడుతున్నాయి. దళిత బహుజన అస్తిత్వాలు వ్యక్తి, సమష్టి అనుభవాల నుండీ రూపొందాయి. ఈ వైరుధ్యాన్ని స్పష్టంగా గుర్తిస్తే అగ్రకుల స్త్రీ వంటింటికి, పైటకి; దళిత, బహుజన స్త్రీ వంటింటికి, పైట(కొంగు)కు ఉన్న వైరుధ్యాన్ని అర్థం చేసుకోగలం. అదే విధంగా ఆధిపత్య ప్రాంత దళిత, స్త్రీవాద కవులను, వెనుకబడ్డ ప్రాంతాలలోని దళిత బహుజన స్త్రీవాద రచయితలలోను స్పష్టంగా ఈ వైరుధ్యం ఉంది.

కోస్తా ప్రాంతపు బహుజన రచయిత 'శప్తభూమి', 'పెన్నేటి మలుపులు' వంటి రాయలసీమ బహుజన రచనలు చేయలేడు. ప్రాదేశికంగా కూడ అస్తిత్వాలు చాల వైవిధ్యంగా మనుగడ సాగిస్తాయి. పెన్నేటి మలుపులు, శప్తభూమి, సాధన, కక్షశిల, కపిరి, ముద్ర వంటి నవలలు రాయలసీమ బహుజన జీవితానికి కుల ప్రత్యేకతను, ప్రాంత నేపథ్యంగా వ్యక్తీకరిస్తున్నాయి. ప్రాదేశిక చైతన్యాన్ని, అస్తిత్వాన్ని అంచనా వేసే సందర్భంలో ప్రాదేశికమైన కుల చైతన్యాన్ని, అస్తిత్వాన్ని కూడ గుర్తించాలి. ఈ పనిని ఏ మార్క్సిస్టు విమర్శకుడు చేయలేకపోవడం దురదృష్టం. ఆధిపత్య ప్రాంత ప్రాదేశిక బహుజన రచయితకు, ఇక్కడున్న ప్రాదేశిక బహుజన రచయితలకు చాల స్పష్టమైన ప్రాదేశిక వైరుధ్యం ఉంది. చారిత్రకంగా రాయలసీమలోని పాళెగాళ్ళ వ్యవస్థ, ప్రాక్తన వ్యవస్థలకు చాల భిన్నమైన సామాజిక వ్యవస్థ మధ్యాంధ్రలో ఉంది. అక్కడ జమిందారీ, ఆధునిక భూస్వామిక పెట్టుబడిదారి వ్యవస్థలున్నాయి. ఈ లక్షణం, నిబద్ధత (commitment), నిమగ్నత (involvement), నిభిడత (inclusiveness)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కాదు. ఇది సరికొత్త విమర్శా పరికరం. రాయలసీమలో జరిగిన రైతు ఆత్మహత్యల్లో బ్రాహ్మణ, కమ్మ కులస్థులు లేరు. రెడ్డి కులస్థులు కొంతవరకు, ఎక్కువ ఆత్మహత్యలు దళిత వెనుకబడిన కులాల్లో మాత్రమే జరిగాయి. ఈ సాహిత్య విమర్శ పరికరం 'ప్రాదేశిక నిమ్నత'. ఇందులో నిభిడత, నిమగ్నత లక్షణాలు ఉంటాయి. వాటితోపాటు ప్రాదేశికమైన వివక్ష కూడ ఇందులో ఒక ప్రత్యేక లక్షణంగా ఉంటుంది. కులాల మధ్య ఎంత వైరుధ్యం ఉంటుందో, అదే కులాల మధ్య ప్రాదేశిక వైరుధ్యం ఉంటుంది. ప్రాదేశికమైన వివక్షను కేవలం కులవివక్షగా మాత్రమే పరిగణించలేం. ఇది ప్రాదేశికమైన కులవివక్ష! ఒక ఆధిపత్య ప్రాంతంలోని బహుజనుల జీవితాలకు వెనుకబడిన బహుజన జీవితాలకు స్పష్టమైన, నిర్ధిష్టమైన తేడా వుంటుంది. ఆధిపత్య ప్రాంత బహుజనులకు, వెనుకబడిన ప్రాంతీయ బహుజన కులాల మధ్య వివక్ష ఉంటుంది. అది కేవలం సామాజికంగా మాత్రమే కాదు. ప్రాదేశిక వివక్ష కూడ ఉంటుంది. ఇది ప్రాదేశిక వర్ణ వివక్ష. ఇది ప్రాదేశిక నిమ్నత (Regional cast inequality). ఇరు ప్రాంతాలలోని కులాల నేపథ్యం ఆ కుల అస్తిత్వాలు, కుల చైతన్యాలు ఒకటే అయినప్పటికీ ఇరు ప్రాంతాలలోని జీవితాలు, అభివృద్ధి, భాష, సంస్కృతి, జీవన విధానం ఒకే విధంగా ఉండవు. ఆర్ధికంగా అభివృద్ధి చెందిన ప్రాంతంలోని నిమ్న కులాలకు, వెనుకబడిన ప్రాంతంలోని నిమ్న కులాలకు ఆర్ధిక అసమానతలు ప్రాదేశికమైనవి. అవి కేవలం వర్ణ వివక్ష సంబంధమైనవి మాత్రమే కాదు. అందుకే రాయలసీమకు చెందిన వెనుకబడిన కులాలకు చెందిన రచయిత మాత్రమే 'సావుకూడు' రాయగలడు. రాయలసీమ దళిత రచయిత మాత్రమే 'మన్నుతిన్న మనిషి' రాయగలడు. ఈ రచనలను మధ్యాంధ్ర బహుజన రచయిత రాయలేడు. ఇది కులంతోపాటు, ప్రాంత, భాషాపరమైన వివక్ష. ఇది ఖచ్చితంగా regional cast inequality. 'ప్రాదేశిక నిమ్నత' కేవలం నిభిడత, నిమగ్నత, నిబద్ధతల మీద అవగాహన ఉంటేనే సరిపోదు. ఇది వెనుకబడిన ప్రాంతాలలోని, వెనుకబడిన కుల చైతన్యంతో, అస్తిత్వంతో ముడిపడి వుంటుంది. నిమగ్నత, నిబిడతలు దళిత, స్త్రీ, బహుజన సాహిత్యాలకు వర్తిస్తాయి. వీటితోపాటు ఈ ప్రాదేశిక నిమ్నత కూడ నిమగ్నత, నిబిడత సరసన ఉంటుంది. రాయలసీమలోని పాలికాడుకి మధ్యాంధ్రలోని పాలేరుకి చాల నిర్ధిష్టమైన తేడా ఉంది. రాయలసీమలో పాలికాడుకి (బహుజన) భూమిలేకపోయినా భూమి ఉన్న రైతు పొలంలోనే పంటను పండిస్తాడు. పొలం ఉన్న రైతూ, పొలం లేని రైతూ కలిసి ఒకే వ్యవసాయ భూమిలో పనిచేసి, పంట పండిస్తారు. సాధ్యమైనంత వరకు ఇద్దరు ఒకే కులం వారై ఉంటారు. పంట పండిన తరువాత పదిశాతం పంటను భూమిలేని సహశ్రమజీవికి అంటే పాలికానికి ఇవ్వడం జరుగుతుంది. అదే మధ్యాంధ్రలో పాలేరు కేవలం ఒక కూలివాడు. లేదా పనివాడు మాత్రమే. వీరిలో సాధ్యమయినంత వరకు వెనుకబడిన కులాలకు చెందిన వారు అయివుంటారు.

దీనికి మరిన్ని నిదర్శనాలు ఇవ్వచ్చు. తిరుపతి వెంకట కవుల్ని తెలంగాణకు చెందిన ఒక కవిజంట కవిత్వ, పాండిత్య యుద్ధంలో ఓడించారు. ఆ సమయంలో తిరుపతి వేంకట కవులు ఆ కవిజంట పట్ల భాషాపరమైన వివక్షను చూపారు. తమ ప్రాంత భాష గొప్పదని, తెలంగాణ భాష అధమం అని వ్యాఖ్యానించినట్లు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఆధారాలున్నాయి. ఇరు కవి జంటలూ ఒకే బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కవులు అయినప్పటికీ ప్రాదేశిక వివక్ష ఉంది. అదే విధంగా శాంతి నారాయణ గారి 'సాధన' నవలలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు భిన్న ప్రాంతాలవారు అయితే వచ్చే సమస్యలు, వివక్ష స్పష్టంగా కనిపిస్తాయి. రాయలసీమకు చెందిన కమ్మవారు కృష్ణా జిల్లాకు చెందిన మరొక కమ్మ కుటుంబంతో వివాహాలు జరుగుతాయి. ఇక్కడి సంస్కృతిలో కుండమార్పిడి పద్ధతి ప్రకారం ఇక్కడి అన్నా చెల్లెళ్ళకు అక్కడి అన్నా చెల్లెళ్ళతో పెళ్ళిళ్ళు జరుగుతాయి. అయితే ఆ జంటల మధ్య, కుటుంబాల మధ్య తిండి, భాష, సంస్కృతుల విషయంలో తీవ్రమైన ప్రాదేశిక వివక్షకు శాంతినారాయణ బలమైన నిదర్శనాలిచ్చారు. అనేక చారిత్రక ఉదాహరణలతో సాధికారికంగా చర్చించారు. అదే విధంగా రాయలసీమలో బోయకులస్తులు కర్నాటక రాష్ట్ర బోయలతో వివాహాలు జరుపుతారు తప్ప మధ్యాంధ్ర ప్రాంతంలోని బోయకులం (ఏజెన్సీ) వారితో వివాహాలు చేసుకోవడానికి సుముఖత చూపరు. కర్నాటక, ఏజెన్సీ రెండింటా బోయలు షెడ్యూల్డ్ ట్రైబ్ గా పరిగణిస్తారు. రాయలసీమలో బోయలు వెనుకబడిన కులాలకు చెందినవారు. కర్నాటక బోయలు షెడ్యూల్డ్ ట్రైబ్ గా ఉన్నప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నారు. ఈ రెండు ప్రాంతాలలోని బోయల మధ్య చారిత్రకంగా సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. అయితే, ఏజెన్సీ వారితో కర్నాటక, రాయలసీమ బోయలకు సాంస్కృతికంగా, చారిత్రకంగా సంబంధ బాంధవ్యాలు లేవు. అంతేగాక, ఆర్థికంగా ఈ రెండు ప్రాంతాలవాళ్ళు, ఏజెన్సీ బోయలకన్నా కాస్త అభివృద్ధిలో వుండటమే దీనికి ప్రధాన కారణం. వెనుకబడిన ప్రాంతాలకు, ఆధిపత్య ప్రాంతాలకూ ఎంత వైరుధ్యం ఉంటుందో; రెండు ప్రాంతాల్లోని బహుజన జీవితాలకు అంతే తేడా జీవితంలో ఉంటుంది.

రాయలసీమ నుంచి ఆధునిక విమర్శ ప్రారంభమయిన విషయం తెలిసిందే. బహుజన సాహిత్య విమర్శ శూద్ర సాహిత్యంలో సింహభాగాన్ని ఆక్రమిస్తుంది. కట్టమంచి రామలింగారెడ్డి వేమన గురించి 'కుటిల మతాచారములు, మూఢభక్తి, వేషధారితనము మొదలగునవి దూలనాడుట యందీత డద్వితీయుడు' అని చెప్పిన విషయంలోనే శూద్రులలో బహుజన సాహిత్య విమర్శ కూడ ఉందని స్పష్టంగా కనిపిస్తుంది. శూద్ర సాహిత్యానికి, శూద్ర సాహిత్య విమర్శను బహుజన విమర్శా పరికరాలతో విమర్శించిన తొలి విమర్శకుడు ఆచార్య కొలుకలూరి ఇనాక్ గారు. ప్రాచీన సాంప్రదాయ సాహిత్యాన్ని బహుజన విమర్శనా సూత్రాలతో ఇనాక్ విమర్శించారు. భట్టుమూర్తి భట్రాజుల కులస్తుడు. శూద్రుడు. ఆయన రాసిన కావ్యాలను, పాండిత్యాన్ని 'శూద్రకవి శుభమూర్తి, వసుచరిత్ర వైశిష్ట్యం' అనే గ్రంథం ప్రాచీన సాహిత్య విమర్శకు కొత్త ద్వారాలు తెరిచింది. ఈ పుస్తకంలో కొన్ని చారిత్రక అవాస్తవాలూ ఉన్నాయి. కొన్ని సామాజిక సత్యాలు ఉన్నాయి. శుభమూర్తి అన్నది నిజమైన పేరు అని భట్టుమూర్తి అన్నది తిట్టుపేరు అని తేల్చారు. కవి శూద్రుడు కావడం వల్ల వసుచరిత్రలో పాత్రల వ్యక్తిత్వాలు, శూద్రతా చైతన్యం, కవి వ్యక్తిత్వం ఏ విధంగా ప్రకాశవంతమయ్యాయో సాధికారికంగా చర్చించారు. ఆనాటి బ్రాహ్మణ కవులైన పెద్దన, సూరనలు కృత్రిమ రత్నాలని శుభమూర్తి, స్వచ్ఛమైన జాతిరత్నమని తేల్చి చెప్పారు.

"గుత్తింబుల్లెలుకుట్టి చంద్రగిరిలో గూడెత్తి పెన్గొండలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

హత్తిన్ సత్రమునందు పేడిబలుదుర్గాధీశు తాంబూలపుం
దిత్తుల్మోసి వదస్థులైన ఘనులన్ దీవింప ...
........................................................ .. దీవించెదన్

మత్తారాతి యయాతి నాగమసుతున్ మంత్రీశ్వరున్ తిమ్మరున్" అనే చాటువు ద్వారా బ్రాహ్మణుడైన తిమ్మరుసును తీక్షణంగా విమర్శించాడని, కొందరు బ్రాహ్మణ దురహంకారుల వల్ల వివక్షను భట్టుమూర్తి ఎదుర్కొన్నాడని నిరూపించారు. (చీపర పాపర తీగెల చేపల బుట్టలల్లినట్లు ... భట్టుమూర్తితో పాటు, బహుజన కులాల్ని అవమానించే చాటువు తెనాలి రామకృష్ణుడు రాసాడని సాహిత్యకారుల అభిప్రాయం. అయితే, ఆ పద్యానికి తెనాలి రామకృష్ణునికి ఏ విధమైన సంబంధం లేదని, తెనాలి రామకృష్ణునికి, భట్టుమూర్తికి కులాలకు అతీతమైన స్నేహం ఉండేదని డా. అంకే శ్రీనివాస్ నిరూపించాడు.)

అదే సమయంలో కొన్ని చారిత్రక అవాస్తవాలూ ఇనాక్ గారి పుస్తకంలో ఉన్నాయి. భట్టుమూర్తి కసునూరు వాడని, తేల్చే శాసనాలున్నాయని చెప్పారు. అది వాస్తవం కాదు. అలాగే అష్ట దిగ్గజ కవులలో లేదా ఆనాటి ప్రసిద్ధ కవులలో ఒకే ఒక్క శూద్రకవి భట్టుమూర్తి అనడం కూడా సత్యం కాదు. మరొక ప్రసిద్ధ కవి కందుకూరి రుద్రకవి విశ్వబ్రాహ్మణ కులస్తుడు. అష్టదిగ్గజ గౌరవాన్ని అందుకున్నాడు.

కొలకలూరి ఇనాక్ గారు 1996లో 'ఆధునిక సాహిత్య విమర్శా సూత్రం'లో నిబిడత గురించి విశేషంగా చర్చించి 'నిబిడత' అనే సరికొత్త విమర్శా పరికరాన్ని తెలుగు సాహిత్యానికి పరిచయం చేసారు. శతాబ్దాంతపు ఈ దశాబ్దంలో నిమగ్నత, నిబద్ధతతో పాటు సాహిత్యంలో నిబిడత చాలా అవసరమైనది. అనివార్యమైనది. వర్ణనీయ వస్తువు వర్ణించేకవిలో ఉండడం, వస్తువే కవికావడం, వస్తువుకూ కవికీ అవినాభావ సంబంధం ఉండడం ఇక్కడ మౌలికాంశం! కవికీ వస్తువుకీ ఏ విధమైన వైరుధ్యం లేకపోవడం, కవి జీవితానుభవమే కవిత కావడం, తనను తానే ఆవిష్కరించుకోవడమే నిబిడత యొక్క ప్రధాన స్వభావం! దీనివల్ల కవే కవితగా నిర్మాణమవుతున్నాడు. ఏ సమాజం కోసం ఆ సమాజం తమ సామాజిక సాహిత్యాన్ని ఆవిష్కరించుకోవడం ఏకత్వంలో భిన్నత్వం కాదు. ఆ వివక్షపూరిత సామాజిక విముక్తి ఆ సామాజిక సాహిత్యమే విముక్తి కారకంగా గుర్తించడం నిబిడత యొక్క మరొక లక్షణం. బహుజనులే తమ అభివృద్ధి కోసం తామే సాంస్కృతిక వ్యక్తీకరణ చేయడం నిబిడతగా వ్యవహరించడం జరుగుతుంది.

ఈ విమర్శా సూత్రాన్ని ప్రతిపాదించి ప్రచారం చేసినది కొలకలూరి ఇనాక్ గారు! ఈ సూత్రం ఆధారంగా షమీవుల్లా 'మైనారిటీ కవిత్వం తాత్త్వికనేపథ్యం' అనే అంశం మీద పరిశోధన చేసిన 2000 సం.లో డాక్టరేట్ అందుకున్నారు. ఇదే విధంగా 'BC కథా సాహిత్యంలో – కులవృత్తులు సామాజిక విశ్లేషణ' అనే అంశం మీద 2016లో మేడకుర్తి ఓబిలేసు, ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ అందుకున్నారు.

బహుజన సాహిత్య విమర్శ శూద్ర సాహిత్య విమర్శలో ప్రధాన పార్శ్వమని చెప్పుకున్నాం. అయితే, సమాజంలో బలమైన అస్తిత్వ ఉద్యమాలు వచ్చేవరకూ బహుజన సాహిత్య విమర్శ వేళ్ళూనుకొనలేదు. తెలుగు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సాహితీవేత్తలు, సాహిత్య విమర్శకులు కులాన్ని గుర్తించకపోవడమే దీనికి ప్రధాన కారణం. మహాప్రస్థానంలో ఒక్క దళిత వెనుకబడిన కులాల కవిత లేకపోవడాన్ని మనం మర్చిపోకూడదు. 'ఊరవతల నీరింకిన చెరువు పక్క ...' అన్న సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలు అని ప్రకటించినా అవి వర్గ దృష్టితో రాసిన కవిత్వం తప్ప, వర్ణ దృష్టితో కాదని అందరికీ తెలుసు. కాదని బుకాయిస్తే చిన్నపిల్లల చేష్టగా పరిగణించడమే తప్ప ఎక్కువగా ఆలోచించవలసిన, చర్చించవలసిన అవసరం లేదు. శర్మిష్టలు, వృద్ధమునులు గుర్తొచ్చినట్లు అరుంధతి, ఏకలవ్యులు స్ఫురణకు రాలేదు. ఇదే సమయంలో మార్క్సిస్టు విమర్శకులు, సాహితీ వేత్తలు ప్రేమ కవిత్వాన్ని తిరోగమన కవిత్వమని అవహేళన చేయడం కూడ చాల ప్రణాళిక బద్ధంగా జరిగిన కుట్రగానే పరిగణించాలి. దళిత, బహుజన వాడల్లో తిరిగినందుకు కృష్ణశాస్త్రి వంటివారిని అగ్రహారాలు వెలివేశాయి. ఈ దేశ సామాజిక వ్యవస్థను భావకవులు అర్థం చేసుకున్నంతగా అభ్యుదయ సాహితీ వేత్తలు అవగాహన చేసుకోలేదు. మార్క్సిస్టు సాహిత్యకారులు ప్రకటించినట్లు ప్రేమ కవిత్వం నిషిద్ధ పదార్థం కాదు. ఈ దేశ వర్ణ సంస్కృతిని మార్చడానికి కులవ్యవస్థ నిర్మూలనకు ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాలే పరిష్కారాలు తప్ప మరేమీ కాదు. అందువల్ల ప్రేమ కవిత్వం కూడ ఒక చారిత్రక అవసరం. కులాన్ని కాపాడటానికి చాల జాగ్రత్తగా ప్రేమ కవిత్వం తిరోగమన కవిత్వమని ప్రచారం చేశారు. విప్లవం వర్ధిల్లాలి అంటే ఎవరి విప్లవం వర్ధిల్లాలి అనే మౌలికమైన ప్రశ్న ఉదయిస్తుంది. వెలివాడల్లోకి వచ్చి సహపంక్తి భోజనాలు చేసి, ప్రేమ కవిత్వం రాసిన భావకవులే పురోగమన వాదులు అవుతారు తప్ప, కులాన్ని కప్పుకొని వర్గ రహిత సమాజం కోసం పోరాటమంటే దళిత, వెనుకబడిన సాహితీవేత్తలు ఎలా అంగీకరిస్తారు? అలాగని, అభ్యుదయ సాహితీవేత్తలకు కులస్పృహలేదని మనం అనుకోకూడదు. 1970 – 80 దశకాలలోనే (అస్తిత్వ ఉద్యమాలు ప్రారంభం కావడానికి ముందే) విశ్వనాథ వంటి సాంప్రదాయ వాదుల్ని 'మనువాదుల'ని ఎదిరించిన మార్క్సిస్టు సాహితీవేత్తలను కులం మీద అవగాహన లేదనుకోవడం కేవలం భ్రమ! అంతేగాదు, గురజాడ 'లవణరాజు కల' (1909), 'కన్యాశుల్కం' (1892), 'మాలవాండ్రపాట' (1909), 'మాలపల్లి' (1924), 'హరిజన శతకం' (1933), 'గబ్బిలం' (1935) వంటి రచనలు స్వాతంత్ర్యానికి ముందే వచ్చాయి. మహాప్రస్థానం కంటే చాల ముందే వచ్చాయి. కాని మహాప్రస్థానం లాంటి అభ్యుదయ రచనల్లో దళిత, వెనుకబడిన కులాల కవిత్వం కనబడదు. సంఘసంస్కరణ ఉద్యమం కూడ భావకవిత్వంలో భాగంగా వచ్చిన సందర్భాన్ని కూడ అవగాహన చేసుకుంటే దేశ అగ్రకుల సామాజిక స్వభావాన్నే అభ్యుదయవాదులు కూడ ప్రకటించారని స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే నిబద్ధత, నిమగ్నతల గురించి వారు విశేషంగా చర్చించారు. నిబిడతను అస్తిత్వ ఉద్యమాలు ప్రారంభమయ్యాక దళిత, బహుజన సాహితీవేత్తలు ప్రత్యేకంగా చర్చించవలసి వచ్చింది. కట్టమంచి రామలింగారెడ్డి, రాచమల్లు రామచంద్రారెడ్డి, ఆర్.ఎస్. సుదర్శనం, త్రిపురనేని మధుసూదనరావు, వల్లంపాటి వెంకటసుబ్బయ్య, సూర్యసాగర్, పాణి వంటి రాయలసీమ విమర్శకులంతా మనువాద సాహిత్యాన్ని మార్క్సిస్టు విమర్శా పరికరాలతోనే చర్చించారు. ఈ వరుసలోనే చేర్చదగిన విమర్శకులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గారు కూడ! శాంతి నారాయణగారి 'పెన్నేటి మలుపులు' నవలను 'కులాన్నే వర్గంగా ప్రతిపాదిస్తున్న' నవల అని ప్రకటించారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అయితే అదే నవలను బండి నారాయణ స్వామి 'ఇది బహుజన రాజకీయ నవల' అని స్పష్టంగా ప్రకటించారు. అంతేగాక, ఇదే నవలను 'దళిత బహుజన తాత్త్వికతకు సిసలైన సాహిత్య రూపమని' జి. లక్ష్మినరసయ్య కూడ తేల్చి చెప్పారు. ఈ దేశంలో ఉన్నది వర్ణమే వర్గం కాదుకదా! అయినప్పటికీ 'గద్దలాడతండాయి, జగడం, అవేద' వంటి చాల మంది బహుజన కవుల రచనలను ఇదే విధమైన వర్గ విమర్శ చేశారు. అయితే 2005 తర్వాత రాచపాళెం దృక్పథంలో చాలా స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. ఆయన కలంలో ఎర్ర సిరానే ఉంది. 1999లో 'అవేద' మీద రాసిన విమర్శకు అదే జూపల్లి ప్రేంచంద్ గారి 'నిచ్చెనమెట్ల లోలకం' మీద 2018లో రాసిన విమర్శకు చాల స్పష్టమైన తేడా ఉంది. ఇది దృక్పథంలో వచ్చిన పరిణామం. ఆయన 'దరిదాపు' పుస్తకం 2008లో వచ్చింది. అందులోకి నిబద్ధతతో పాటు అనివార్యంగా నిమగ్నత కూడ వచ్చి చేరింది. నిమగ్నతను మార్క్సిస్టులే పరిచయం చేసినప్పటికీ, కుల చైతన్య ఉద్యమం ప్రభావం 'దరిదాపు' పుస్తకం మీద ఉంది. దార్ల వెంకటేశ్వరరావు గారిది బహుజన దృక్పథమని 2012లో రాచపాళెం ప్రకటించారు. అయితే, అదే దార్లవారి మీద 2005కు ముందు రాసి ఉండి ఉంటే ఖచ్చితంగా మార్క్సిస్టు దృక్పథంతోనే విమర్శించి ఉండేవారు.

దళిత, వెనుకబడిన కులాల భాషమీద రాయలసీమలో చాల విలువైన చర్చ జరిగింది. అగ్రవర్ణ కులాల మాండలికానికి, వెనుకబడిన దళిత మాండలికాలకు చాల స్పష్టమైన తేడా ఉందని ఇనాక్ నిరూపించారు. 1985లో 'వడ్రంగం' మాండలిక వృత్తిపదకోశానికి జి.ఎన్. రెడ్డి రాసిన ముందుమాట కుల మాండలికానికి ఉన్న ప్రత్యేకతను చాటి చెబుతుంది. ఈ పదకోశ నిర్మాణంలో రాయలసీమవారైన కేతు విశ్వనాథరెడ్డి, జి. నాగయ్య ఉండటం గమనించవలసిన విషయం. 1976లోనే కుమ్మర వృత్తికి చెందిన నిఘంటువుకు రాసిన పీఠిక కూడ వర్ణ మాండలిక ప్రాధాన్యతను తెలియజేస్తుంది. 2005లో నడుస్తున్న చరిత్ర పత్రికలో కోస్తా ప్రాంత మేధావి కత్తి పద్మారావు, శాంతినారాయణ గారిని మాండలిక నిఘంటువుగా అభివర్ణించారు. రాయలసీమలోని బహుజన జీవితంలోని భాషా ప్రయోగాలకు, అగ్రవర్ణ భాషా ప్రయోగాలకీ మధ్యనున్న తేడాలను చాల నిర్దిష్టంగా విశ్లేషించారు. రాయలసీమ బహుజనుల్లోని ప్రాదేశికమైన మాండలిక ప్రాధాన్యత గురించి బండి నారాయణస్వామి చాల లోతుగా చర్చించారు. ఉత్పత్తి కులాల మాండలికమే రాయలసీమ మాండలికమని తేల్చిచెప్పిన పరిశోధనాత్మక వ్యాసాన్ని బండి నారాయణస్వామి రాశారు. చారిత్రకంగా, ఆర్థికంగా, సామాజికంగా ఉత్పత్తి కులాల భాష రాయలసీమ మాండలికంగా రూపొందిన విధానాన్ని శాస్త్రీయంగా నిరూపించారు. రాయలసీమ సమాజంలో అగ్ర వర్ణాల జనాభా శాతం 16%కి మించి ఉండదు. మిగిలిన సమాజం అంతా, దళిత, వెనుకబడిన, శ్రామిక కులాల సాంస్కృతిక అభివ్యక్తే రాయలసీమ మాండలికం అవుతుంది తప్ప, అగ్రవర్ణ అభివ్యక్తి రాయలసీమ ప్రాదేశిక మాండలికం అయ్యే అవకాశం లేదు.

విమర్శకు రాయలసీమ పర్యాయపదంగా ఉన్నమాట వాస్తవం. అయితే, పర్స్పెక్టివ్ వారు 2018లో 25 మందితో వ్యాసాలు రాయించి, 'బహుళ' పేరుతో పుస్తకాన్ని ప్రచురించారు. అందులో కేవలం ముగ్గురు మాత్రమే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రాయసీమ వ్యక్తులుండటం శోచనీయం. అదే విధంగా అందులో కేవలం రెండు వ్యాసాలు మాత్రమే బహుజన సాహిత్య విమర్శ గురించి చర్చించడం కూడ దురదృష్టకరమైన విషయం. రాధేయగారు కూడ బహుజన కవిత్వం మీద కొన్ని వ్యాసాలు రాశారు. రాధేయ కవిత్వంలోని సౌందర్యాంశాలను లోతుగా చర్చించారు. బహుజన సాహిత్య సౌందర్యాన్ని గుర్తిస్తూ రాజారాం గారి ‘మట్టిపూలు’ వ్యాస సంపుటిలో రెండు వ్యాసాలు ఉన్నాయి. అదే విధంగా వెంకటకృష్ణగారు తను ‘రవ్వలసడి’లో ఐదు వ్యాసాలు బహుజన కవిత్వ సౌందర్యాన్ని విశ్లేషించారు.